విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 31, జనవరి 2024

జగన్ పాలనలో ప్రత్యేక హోదా ఎక్కడ?

- సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి అని గతంలో పాదయాత్రలో తాము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా హోదా తెస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలు గడచినా తేలేదని సీపీఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున ఎద్దేవా చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో ప్రస్తుత ముఖ్యమంత్రి మాట చెప్పి మడమ తిప్పారన్నారు. పోలవరం నిర్మాణం పూర్తి కాలేదని, కడప ఉక్కు ఫ్యాక్టరీ మాటలకే పరిమితమయ్యారని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఊసేలేదని, రాజధాని ఏదో తెలియలేని పరిస్థితి నెలకొందని, అప్పుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ టిడ్కో ఇళ్ల నిర్మాణం 90 శాతం పూర్తి అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేని పరిస్థితి ఉందన్నారు. జగనన్న 31 లక్షల ఇల్లు పూర్తికాని పరిస్థితి, నూతనంగా ప్రాజెక్టుల నిర్మాణానికి నోచుకోలేదని, రాష్ట్రాన్ని కరువు నుండి కాపాడడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. దిక్కు తోచని స్థితిలో రైతన్నలు, అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామని మోసం చేశారన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామని మాయ మాటలు చెప్పారన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి తిప్పేస్వామి, సీపీఐ పట్టణ ఇంచార్జి నరసింహులు, రాయదుర్గం మండల కార్యదర్శి దుర్గన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లోపు వైసీపీ ఖాళీ కావడం ఖాయం

- కేసులెన్ని పెట్టినా చంద్రబాబు నిజాయితీకి మరక అంటించలేరు..

- మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టినా న్యాయస్థానాల్లో ఆయన నిజాయితీ నిరూపితమవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. సుప్రీం కోర్టులో ఇన్నర్‌రింగ్ రోడ్ అంశంపై ప్రభుత్వం వేసిన పిటీషన్ కొట్టివేసిన నేపథ్యంలో విజయవాడలో ఉన్న ఆమె మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతిపై పోరాడుతున్నా రనే అక్కసుతో చంద్రబాబుపై అవినీతి మరక అంటించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆయనపై అనేక కేసులు పెట్టి జైలు పాలు చేశారని.... అయినా న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందన్న నమ్మకం చంద్రబాబు పోరాడుతున్నారని అన్నారు. తాజాగా సుప్రీం కోర్టు జగన్ సర్కార్ కు చెంప పెట్టు అన్నారు. అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందన్నారు. ఐఆర్ఆర్ కేసులో సహ నిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకూ వర్తిస్తాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. గతంలో హైకోర్టు చెప్పినా వినకుండా మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్లారన్నారు. నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చు కానీ కచ్చితంగా గెలుస్తుందనే విషయాన్ని ఇప్పటికైనా జగన్ రెడ్డి అర్థం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం చంద్రబాబు రా కదలిరా సభలకు వస్తున్న జనం చూస్తుంటే ఆయన పై ప్రజలు ఎంత నమ్మకం పెట్టుకున్నారో అర్థమవుతోందన్నారు. తెలుగుదేశం పార్టీకి 5 కోట్ల ప్రజలే స్టార్ క్యాంపైనర్లని.. అవినీతి, అక్రమాల్లో కూరుకు పోయిన ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజులు ఇక ఎంతో దూరం లో లేవన్నారు. కచ్చితంగా చంద్రబాబును మరోసారి సీఎం చేసుకుంటారన్నారు. జగన్ రెడ్డి పెత్తందారీ వ్యవస్థకు విసిగి పోయిన వైసీపీ నేతలంతా టీడీపీలో చేరుతున్నారన్నారు.

కోకో పోటీల్లో జేఎన్‌టీయూ విజయభేరి

విశాలాంధ్ర-జేఎన్టీయూ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం స్పోర్ట్స్ విభాగం పిటిసిలో ఆడుదాం ఆంధ్రా కో కో పురుషుల విభాగంలో తొలి స్థానాన్ని కైవసం చేసుకుని విజయభేరి మోగించింది. అనంతపురం మేయర్ చేతుల మీదుగా కప్, మెడల్స్, సర్టిఫికేట్లు, రూ.35 వేల ప్రైజ్ మని అందుకున్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పికే.పవన్‌కుమార్, టి.భవాని, శంకర్, అవినాష్, కే.ప్రవీణ్, పి.వంశీ కృష్ణ, కే.దిలీప్, సూర్య, సాయితేజ ను ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు, రెక్టార్ ఆచార్య యం. విజయకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి.సత్యనారాయణ , స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ శ్రీ జోజిరెడ్డిని అభినందించారు.

కుష్టు వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

డీఎంహెచ్ఓ డా.ఈ.బి దేవి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి దేవి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి టెంపరరీ వార్డులో మహాత్మాగాంధీ వర్ధంతిని జాతీయ కుష్టు నిర్మూలన దినంగా జరప బడుతున్న సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందదర్భంగా ఆమె మాట్లా దుతూ.. ఈ రోజు నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు, 15 రోజుల పాటు "స్పర్శ "లెప్రసీ అవగాహన ప్రచారం 2024. "వివక్షను నిర్మూ లిద్దాం గౌరవాన్ని స్వాగతిద్దాం "అను నినాదంతో జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.కుష్టువ్యాధి బాధితులకు యంసిఆర్. చెప్పల్స్ పంపిణీ చేశారు. సమావేశంలో జిల్లా కుష్టు, ఎయిడ్స్, టీబీ జిల్లా అధికారి. డా.అనుపమ జేమ్స్, కుష్టువ్యాధి నిర్మూలన విభాగం. సిబ్బంది డా.గంగాధర్‌రెడ్డి, డా.శివారెడ్డి, పారా మెడికల్. అధికారి. నాగన్న, హెచ్ఈఓ. సత్యనారాయణ పాల్గొన్నారు.

శికారీల స్థితిగతులు మారుస్తాం..

- జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: వెనుకబడిన శికారీల స్థితిగతులు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని టీవీ టవర్ వద్దనున్న శికారీల స్థితిగతులను పరిశీలించి, వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ శికారీల స్థితిగతులను మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. శికారీల వివరాలు పరిశీలన చేసి లబ్దిదారుల డేటా ప్రకారం వారికి ఉప్పరపల్లి వద్ద సొంత ఇంటి పట్టాలను అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా శికారీల ఇళ్లను పరిశీలించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇక్కడ ఎన్ని సంవత్సరాల నుంచి ఉంటున్నారు, వారి జీవన శైలి, తదితర వివరాలను ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు బాలకిషన్, విజయలక్ష్మి, సీఐ విశ్వనాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మాతృ,శిశు మరణాలను కట్టడి చేయండి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన 2 మాతృ మరణం మరియు ఆరు 6 శిశు మరణాలుకు గల కారణాలు పైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్, సిబ్బందితో మంగళవారం సమీక్ష సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈబి దేవి మాట్లాడుతూ మాతృ మరణాలు శిశుమరణాలు నివారించాలని, ముఖ్యంగా శిశు మరణం జరిగి నప్పుడు మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండావైద్యులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ 12 వారాలలోపు రిజిస్ట్రార్ చేసుకొని, ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించరాదన్నారు. ప్రమా దకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకు కనీసం 10 డెలివరీలు చేయాలన్నారు. మదర్ అండ్ చైల్డ్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్.యుగంధర్ మాట్లాడుతూ.. రక్త హీనత, గుండె సంబంధిత సమస్యలు, తక్కువ ఎత్తు, కాన్పుకు కాన్పుకు ఎక్కువ సమయం వున్నా, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కువ వున్నా, బిడ్డ పెరుగుదల లేక పోయిన, హైరిస్క్ గర్భవతులకు ప్రత్యేక వైద్యసేవలు అం దించాలని కోరారు. జిల్లా ఆసుపత్రుల కో-ఆర్డినేటర్ డా.పాల్ రవికుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైసీపీలోకి 20 కుటుంబాల చేరిక

విశాలాంధ్ర-యాడికి: యాడికి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు తాడపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నబి రసూల్,రవితేజ,సాయి రెడ్డి,భయపరెడ్డి, మోహన్ రెడ్డి, నీలావతి, రసూల్ బి, లక్ష్మీదేవి, సుబ్బమ్మ, హసన్ వలి కుటుంబాలతో పాటు మరో పది కుటుంబాలు యాడికి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీని వీడి యాడికి వైసిపి సీనియర్ నాయకులైన బొంబాయి రమేష్ నాయుడు, బాల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైసీపీలోకి చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైఎస్ఆర్సిపి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

దుర్గం వాసికి భారత సేవారత్న పురస్కారం

విశాలాంధ్ర-రాయదుర్గం : ఆదివారం విశాఖ నగరంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో తాసుబెల్లి ఫౌండేషన్. సంస్థ సిల్వర్ జూబ్లీ సందర్భంగా దక్షిణ భారత దేశ వ్యాప్తంగా పలు సేవా కార్యక్ర మాలు చేస్తున్న వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు ఇస్తున్న భారత సేవారత్న పురస్కారాలకు గాను రక్తసంబంధం, మరియు వివిధ గ్రూపుల్లో రక్తం కోసం సంబంధించి మెసేజ్లు వచ్చిన స్పందించి అక్కడే రక్తం సమయానికి అందించడం, 63 సార్లు రక్తదానం చేసిన గుమ్మగట్టకు చెందిన ఈరన్నకు భారత సేవారత్న పురస్కారం జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈరన్న మాట్లాడుతూ ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తాసుబెల్లి ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు శంకర్ నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

కోట్ల విలువచేసే కార్పోరేషన్ స్థలాలపై అధికార పార్టీ నేతల కన్ను

- సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: నగర పరిధిలోని కార్పోరేషన్ స్థలాలతో పాటు అమాయక ప్రజల పూర్వపు ఆస్తులను కబ్జాదారులు ఆక్రమించుకుంటున్నారని నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నా కార్పోరేషన్ కు చెందిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు ఆరోపించారు. ఈమేరకు మంగళవారం ఆపార్టీ నాయకులతో కలసి నగర కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. శ్రీరాములు మాట్లాడుతూ నగరంలోని వేణుగోపాల నగర్‌లో సర్వే నెంబర్ 179-1లో రాయపాటి రంగ నాయకమ్మ, నాగలింగప్పల పూర్వపు ఆస్తి సుమారు 50 సెంట్ల స్థలాన్ని 1985 లో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ మార్గ్‌లో అధికార పార్టీ నేతలు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆర్టీసి బస్టాండ్ కు దగ్గరలో ఉన్న 7 ఎకరాల సెంట్రల్ పార్క్ స్థలంలో 1 ఎకరా 50 సెంట్లు కబ్జాకు గురౌతున్నా సంబంధిత అధికారుల్లో చలనం లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ స్థలాలు అక్రమిస్తున్నారని అనేక మార్లు దినపత్రికల్లో వెలుగు చూసినా, సీపీఐ నగర కమిటీ అధ్వర్యంలో ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించినా ప్రయోజనం లేదన్నారు. అనేక ప్రాంతాల్లో నగర పాలక సంస్థ స్థలాలకు కబ్జాదారులు కంచే వేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. శ్రీనగర్‌కాలనీలోని సర్వే నెంబర్40-2000, 353లోని 3 సెంట్ల స్థలాన్ని అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జాకు ప్రయత్నిం చడంతో సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశామని దీంతో అధికారులు ఆ స్థలంలో బోర్డులు నాటించారని గుర్తు చేశారు. అదే స్థలంలో కబ్జాదారులు బోర్డులు తొలగించి ఆక్రమించారన్నారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపీర, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, సంతోష్ కుమార్, నాయకులు చాంద్ బాష, రజాక్, మున్నా, నాగప్ప పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తా..

సాకే నారాయణస్వామి

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ప్రజలందరూ దీవించి ఓటువేసి గెలిపించాలని సాకే నారాయణస్వామి ఓటర్లను కోరారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహా నికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మీడి యాతో మాట్లా డారు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ,వర్గాలు శింగనమల నియోజక వర్గంలో ఏమాత్రం అభివృద్ధి చెందకపోవడం శోచనీయమన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్న తక్కువ మెజార్టీలో ఉన్న కాప, కమ్మ కులస్తులు మాత్రమే ఆధిపత్యం చెలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, వెనుకబడిన నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు.

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మహాత్మా, కళాశాలకు చెందిన డిగ్రీ, ఇంటర్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మండల పరిధిలోని లత్తావరం, లత్తవరం తండా గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆరవ రోజు స్థానిక సచివాలయాల వద్ద ఏఎన్ఎం చంద్రకళ వైద్య సిబ్బంది గ్రామస్తులకు బిపి, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించి పరీక్షలను నిర్వహించారు. వైద్య సిబ్బంది మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు రావన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బసవరాజు, కేకే ప్రసాద్, సీనియర్ అధ్యాపకులు సంపత్ కుమార్,ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ హనుమన్నతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సత్యనారాయణ, సంపత్, సీనియర్ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ సేవలు చిరస్మరణీయం

వర్ధంతి సభలో పలువురు నాయకుల ఘన నివాళి

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: స్థానిక టీడీపీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు గాంధీజీకి ఘన నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులతో మహాత్మా గాంధీ బ్రిటిష్ వారిపై స్వాతంత్ర ఉద్యమంలో అహింస వాదంతో భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. స్వాతంత్రం కోసం శాంతియుతంగా ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కడ్డిపుడి మహబూబ్ బాషా, మాజీ కౌన్సిలర్ సిద్దప్ప, సీనియర్ నాయకుల తిప్పేస్వామి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున పాల్గొన్నారు.

జాతిపిత అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర-ఉరవకొండ: జాతిపిత మహాత్మా గాంధీజీ భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివని, అయన అందరికీ ఆదర్శమని విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి అన్నారు. మంగళవారం గడేకల్లు గ్రామ సచివాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరు కూడా అహింసా మార్గాన్ని నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ మరియు లియో క్లబ్ ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-యాడికి: రాయలచెరువు గ్రామంలో గల లయన్స్ క్లబ్ ఆఫీస్‌లో లయన్స్ లియో క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ శాంతి, అహింస నినాదాలతో సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలతో గాంధీజీ దేశానికి స్వాతంత్రం తెచ్చారన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రామ మోహన్ రెడ్డి, ఇస్మాయిల్, వికాస్ స్కూల్ రామకృష్ణ, నిదనాదు రామకృష్ణ రాజశేఖర్, కత్తి రమేష్, హాజీ పాల్గొన్నారు.

బ్రిటీషర్లను గడగడలాండిన మహానేత

విశాలాంధ-తాడిపత్రి: పట్టణంలోని నెహ్రూ పార్కులో మంగళవారం సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. భారతీయులందరినీ ఒకటిచేసి స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపి బ్రిటీషర్లను గడగడలాడించిన మహావీరుడు గాంధీజీ అని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు, రామంజి, శ్రీరాములు, నాగేంద్ర ఏఐటీయూసీ నాయకులు రమణ, గౌడ్, శ్రీనివాసులు యాదవ్, రత్నమయ్య, అబ్రహం, నరసింహారెడ్డి, సంజన్న పాల్గొన్నారు.

గ్రామ దేవరలో పాల్గొన్న ఎమ్మెల్యే కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: గూల్య పాళ్యం గ్రామంలో మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగిన గ్రామ దేవత పెద్దమ్మ గ్రామ దేవర కార్యక్రమంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పెద్దమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

నగరూరులో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-యాడికి : నగరూరు గ్రామ సచివాలయం నందు మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ రుక్మాంగద రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు, 250 మంది ప్రజలు వైద్యులచే ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ కాశప్ప, పంచాయతీ సెక్రటరీ వసుంధర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయకుండా ఉండాలని టీడీపీ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు, బీఎల్ఎలకు సూచించారు. గురువారం నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ విజయం కోసం పోల్ మేనేజ్‌మెంట్‌పై ఆధారపడి ఉందని, గ్రామాల్లో టీడీపీ నాయకుల ఓట్లను కూడా తొలగించేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నా రని, దీనిపై జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లో లేని ఓటర్ల పేర్లు కూడా ఓటరు జాబితాలో ఉన్నాయని వీటిని గుర్తించి తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

విలేజ్ క్లినిక్ రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -పుట్లూరు: మండల పరిధిలోని మడుగుపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ విలేజ్ క్లినిక్, అలాగే ఎల్లుట్ల గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ విలేజ్ క్లినిక్‌ల నూతన భవనాలను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చరిత్రలో లేని విధంగా పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి అందించామన్నారు.రాబోయే ఎన్నికలలో జగనన్నని మరోసారి ముఖ్య మంత్రి చేసుకుందామని కోరారు. కార్యక్రమంలో శింగనమల నియోజక వర్గ సమన్వయకర్త యం. వీరాంజనేయులు, చైర్మన్ పాల్గొన్నారు.

రాప్తాడులె వినియోగంలోకి ధోబీఘాట్

ఎమ్మెల్యే చొరవపై రజకుల ఆనందం

విశాలాంధ్ర-రాప్తాడు: మండల కేంద్రంలో నిరుపయోగంలో ఉన్న రజకులకు జీవనాధారమైన ధోబీఘాట్ వినియోగంలోకి వచ్చింది. గతంలో రాప్తాడు సమీపంలో ఉన్న దోబీఘాట్‌కు నీటి వసతి లేకపోవడంతో రజకులు ఇబ్బందులు పడుతుండడంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఉచితంగా బోరు వేయించగా పుష్కలంగా నీళ్లు పడ్డాయి. అలాగే మరమ్మతులకు గురైన పైప్ లైన్ స్థానంలో కొత్త పైపులను ఏర్పాటు చేయించారు. దోబీఘాట్ వినియోగంలోకి రావడంతో రజకులంతా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

బాలాపురం హెల్త్ క్లినిక్‌లో వైద్య సేవలు

విశాలాంధ్ర-పుట్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాలాపురం వైయస్సార్ హెల్త్ క్లినిక్‌లో సచివాలయ పరిధిలో ప్రజలకు డాక్టర్ శ్రీవాణి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ వృద్ధులకు, అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులను అందజేశామని, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వెంటనే హెల్త్ క్లినిక్‌ని లేక వైద్యులను సంప్రదించాలని తెలియజేశారు.

విద్యుత్ పరికరాలపై పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులకు అవగాహన

జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల సూచన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నాల్గవ సెమిస్టర్ విద్యార్థులకు మంగళవారం ఉరవకొండ పట్టణ సమీపంలో ఉన్న 132 కెవి సబ్ స్టేషన్‌లో విద్యుత్ పరికరాలు తదితర అనేక అంశాలపై ఇంజనీరింగ్ అధికారి వనిత విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ ట్రిబుల్ ఈ శాఖ అధిపతి వై.సురేష్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులు సబ్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ వనిత విద్యార్థులకు విద్యుత్ పరికరాలు వాటి పనితీరు వాటి ఉపయోగాలు, ట్రాన్స్‌ఫార్మర్ల రక్షణ, పరికరాలు, బ్యాటరీల అనుసంధానం, ట్రాన్స్‌ఫార్మర్లలో అంతర్గత, బాహ్య లక్షణాలను వాటి సామర్థ్యం, వివిధ రకాల నష్టాలు మీటరింగుల పని విధానం తదితర అనేక అంశాలపై దాదాపు మూడు గంటల పాటు విద్యార్థులకు ఆమె అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా పాలిటెక్నిక్ విద్యార్థులు మాట్లా దుతూ సబ్‌స్టేషన్ సందర్శించడం వల్ల ఎన్నో కొత్త విషయాలను తాము తెలుసు కోగలిగామని ఇంజనీరింగ్ అధికారి వనితకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 31, జనవరి 2024

పాఠశాలల్లో కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర-గోరంట్ల: రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు సంబంధించి లేపాక్షి, గోరంట్ల పట్టణాలలో వివిధ పాఠశాలలో(స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాలు, రిసెప్షన్ కేంద్రం ఏర్పాటునకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఆర్డీవోలు పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం రమేష్ రెడ్డి పాల్గొన్నారు, జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాలు, రిసెప్షన్ కేంద్రాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలి, ఎన్ని రూమ్ లు అవసరం అవుతాయి, తదితర వివరాలు అధికారు లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం కొత్త మాన్యువల్‌ను అనుసరించి ఎలాంటి ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు, లేపాక్షి మండలంలోని చోళ సముద్రం, నాయిని పల్లి క్రాస్‌లో అంబేద్కర్ గురుకుల ఉన్నత పాఠశాలను పరిశీలించారు. డార్మెంటరీ రూము, వివిధ తరగతి గదులను పరిశీలించారు. ప్రిన్సిపాల్ రూమును, ల్యాబ్ లను పరిశీలించారు, 6.4 వెడల్పు, 15.4 పొడవు గలిగిన గదులను పరిశీలించారు. రెవెన్యూ వారు తయారుచేసిన మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏ ఒక్క ఓటరు కూడా పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు రెండు కిలోమీటర్ల కంటే ఎక్కువ నడవరాదని ఉద్దేశంతో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కార్యాచరణ అమలు చేస్తామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు ఉండే విధంగా ఏర్పాట్లు చేయడానికి అవసరమైన కేంద్రాలు గుర్తిం చడానికి మంగళవారం క్షేత్ర స్థాయిలో జిల్లాలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించామని కలెక్టర్ పేర్కొన్నారు. గురుకుల ఉన్నత పాఠశాలకు, గ్రౌండ్‌ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్, గోరంట్ల న్యూ మాంటోరియ స్కూలును పరిశీలించారు, మూడు నియోజక వర్గాలకు సంబంధించి రిసెప్షన్ సెంటర్,కౌంటింగ్ కేంద్రాలు ఇక్కడ ఏర్పాటు చేయ డానికి స్థలాన్ని పరిశీలించుచున్నామని చెప్పారు.

మడకశిర నుండే ఎన్నికల ప్రచార శంఖారావం పూరించనున్న షర్మిల

- 5వ తేదీన షర్మిల సారథ్యంలో మడకశిర నుంచి రాజీవ్ పల్లెబాటకు శ్రీకారం
- సొంత చెల్లిపై జగన్ విమర్శలు తగవు
- కాంగ్రెస్ పార్టీ షర్మిలకు పుట్టినిల్లు.. మీకెందుకు భయం
- సీడబ్ల్యుసీ సభ్యుడు రఘువీరారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో, శ్రీ సత్యసాయి : రాజీవ్‌పల్లె బాట ద్వారా మళ్ళీ ప్రజల్లోలోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని అడుగుదామని మాజీమంత్రి మాజీ ఏపీ పీసీసీ అధ్యక్షుడు ప్రస్తుత సీడబ్ల్యుసీ సభ్యుడు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి పేర్కొన్నారు మంగళ వారం మడకశిర పట్టణంలో నీలకంఠకోల్డ్ స్టోరేజ్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో రఘువీరా రెడ్డి మాట్లాడుతూ గతంలో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన రాజీవ్ పల్లెబాట కార్యక్ర మాన్ని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల సారథంలో మడకశిర నుంచి ఈనెల 5వ తారీఖున ప్రారంభిస్తామని తెలియజేశారు. కావున ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. షర్మిలపై వ్యక్తిగత విమర్శలు చేయడం జగన్‌కు సరికాదన్నారు. అన్ని కుటుంబాలలో రెండు పార్టీల్లో ఉన్నారు కానీ మీలాగా సొంత చెల్లెలుపై విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. షర్మిలపై వ్యక్తిగత విమ ర్శలు మానండి అంటూ వైసీపీ పార్టీపై పరోక్షంగా చురక లంటించిన రఘువీరా రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ షర్మిలకు పుట్టనిల్లు లాంటిదని ఆమె పుట్టింటికి వస్తే నీకెందుకు అంత భయం అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టం ఉందని చూస్తూ ఊరుకోకుండా పుట్టింటికి వచ్చి ఆ కష్టాన్ని తాను భుజంపై మోస్తున్నదని రఘువీరారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంగుల వాయి పాల్యం ప్రభాకర్ రెడ్డి బి.ఎన్ మూర్తి అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు మంజునాథ్ గౌడప్ప లోకేష్ గురుమూర్తి, నాగరాజు టౌన్ ప్రెసిడెంట్ బాబు ప్రసాద్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఎంపీపీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

శ్రీ సత్య కృప మహిళా డిగ్రీ కళాశాల అనుమతులు రద్దు చేయాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీ సత్య కృప మహిళా డిగ్రీ కళాశాల యుజిసి నిబంధనల ప్రకారం నిర్వహించడం లేదని పక్క కమర్షియల్ భవనంలో ఈ కళాశాల నడుపుతున్నారని, వెంటనే అనుమ తులు రద్దు చేయాలని మంగళవారం ఎస్‌ఎఫ్ఐ, ఏపీఎస్ఎఫ్ ఆధ్వర్యం లో నడుపుతున్నారని ఫిర్యాదును ఆర్డీవో కార్యాలయంలో ఏవో ఖత్రిజున్ కుప్రాకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నామాల నాగార్జున, ఏపీఎస్ ఎఫ్జిల్లా అధ్యక్షుడు రావుల చెరువు సురేష్ మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ కాం ప్లెక్స్‌లో కళాశాలను నిర్వహిస్తున్నారని, విద్యార్థినీలకు కనీసమైన సౌక ర్యాలు కల్పించడం లేదని, కాంప్లెక్స్‌లో ఉన్న సెల్ టవర్ రేడియేషన్ ద్వారా విద్యార్థులకు అనారోగ్యానికి కూడా గురయ్యే పరిస్థితిలు అధికం గా ఉన్నాయని 3 బ్యాంక్ ద్వారా అనునిత్యం ప్రజలతో రద్దీగా ఉంటున్న ఈ ప్రదేశంలో విద్యార్థినీయులకు ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. కళాశాలను ఇక్కడి నుండి తొలగించి వేరే చోటకు మార్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఖత్రిజున్ కుప్రా మాటా ్లడుతూ తక్షణం పర్యవేక్షణ చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి..

బీజేపీ పట్టణ అధ్యక్షులు డిష్ రాజు

విశాలాంధ్ర-ధర్మవరం: మహాత్మా గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు డిష్ రాజు పేర్కొన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించుకున్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ అహింసతోనే భారతదేశానికి స్వాతంత్యం తెచ్చారని, సహనం, ఓర్పుతో ఉంటేనే విజయాలు సాధిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు రాప్తాటి రాము,, దుస్సా కృష్ణ, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి యాదవ్, హరి, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నబి రసూల్, సీనియర్ నాయకులు నారాయణస్వామి, రహీం, సరితాళ దస్తగిరి, వీరన్న, సూర్యనారాయణ, హరి, దం పెట్ల అంజి పాల్గొన్నారు.

ఘనంగా లక్ష పుష్పార్చన ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కెపిటి వీధిలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘము వాటి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో లక్షార్చన పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్, జిల్లా అధ్యక్షులు కలవల రాంకుమార్, నగర సంకీర్తన సంగం గోపా చంద్ర, గురు స్వామి దోరణాల సుఖానందా తెలిపారు. వాసవి మాల ధారణ దీక్ష చేపట్టిన 108 మంది మాల ధారణ వారిచే ఆలయంలో సామూహిక పూజా కార్యక్రమాన్ని అర్చకులు నారాయణ మూర్తి, చంద్రశేఖర్ శర్మ, వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారని తెలిపారు. అనంతరం వందలాది మందికి ఆర్యవైశ్య పాత సత్రంలో బోధన పంపిణీ కూడా నిర్వహించారు. బుధవారం గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వాసవి మహిళా మండలి జిల్లా అండ్ పట్టణ అధ్యక్షురాలు పొలమాడ రూపా రాగిణి, సుశీల, ప్రవీణ, తదితరులు పాల్గొన్నారు.

చివరి క్షణం వరకు టికెట్ కోసం ప్రయత్నిస్తూనే ఉంటా

- పదేళ్లుగా పార్టీకి పనిచేయని వాళ్లే విమర్శిస్తున్నారు
- టీడీపీతో కుమ్మక్కై.. రాజకీయం మానుకోండి
- జగన్‌మోహన్‌రెడ్డి మాటను శిరసావహిస్తా
- మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

విశాలాంధ్ర మడకశిర: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకు నామినేషన్ వేసే చివరి క్షణం వరకు టికెట్ కోసం ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటానని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఆర్‌అండ్‌బి వసతి గృహంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కుటుంబంతో నాకు 40 సంవత్సరాలుగా అనుబంధమని నేను చదువుకునే రోజుల నుండి వైయస్సార్‌తో సాన్నిహిత్యం ఉందని వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సలంతోనే డాక్టర్ వృత్తిని వదిలి రాజకీయాల్లోకి అడుగులు వేశానని జగన్ టికెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా ముఖ్యమంత్రి జగన్ వెంటే నడుస్తానని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి వివరించారు. నాపై అసమ్మతి నేతలు చేసిన ఆరోపణలు ఏమాత్రం నిజం కాదని ఇలాంటి చౌకబారు పనులు మానుకోకపోతే నేను కూడా మాట్లాడాల్సి ఉంటుందని హెచ్చరించారు. పది సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందించకుండా కేవలం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాత్రమే మీరు చురుకుగా పాల్గొని మీ పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 2014, 2019 ఎన్నికలలో మీరు ప్రాతినిధ్యం వహించే సొంత గ్రామాల లోనే తెలుగుదేశం పార్టీకి ఆదిత్యం వచ్చిందనే సంగతి గుర్తుంచుకొని మాట్లాడితే గౌరవంగా ఉంటుందని అసమ్మతి నేతలపై చురకలు అంటించారు. తెలుగుదేశం పార్టీతో కుమ్మక్కు రాజకీయాలు చేసి పార్టీని దిగజారుస్తున్నారని మీరు ఎన్ని పన్నాగాలు చేసాని మడకశిరలో గెలిచేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు .గడిచిన సంవత్సరాలలో గడపగడపలో కానీ ఆసరా కార్యక్రమంలో గానీ,జగనన్న సురక్ష కార్యక్రమంలో గానీ,ఆంధ్రప్రదేశ్ కు జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో గానీ బస్సు యాత్రలో కానీ ఎక్కడ కనపడని మీరు నాపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హై కామాండ్‌కు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీటన్నింటినీ జగన్ దృష్టికి తీసుకెళ్లి వివరిస్తానని.. జగన్ తనకు న్యాయం చేస్తాడన్న నమ్మకం ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే నా లక్ష్యమన్నారు. జడ్పిటిసి అనంతరాజు, ఎంపీపీలు కవితా సత్యనారా యణ,రాధమ్మ, ఈరన్న, మండల కన్వీనర్లు రామిరెడ్డి, త్రిలోక్‌నాథ్, నర్సింహారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మోతి రామ్నాయక్, చంద్ర, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఐదు మండలాల సచివాలయ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

9న సోమందేపల్లిలో చేనేత మహాసభలు..

చేనేత జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని చేనేత కార్యాలయంలో చేనేత కార్మిక సంఘం మండల గౌరవ అధ్య క్షులు బాలస్వామి అధ్యక్షతన చేనేత జిల్లా మహాసభల కరపత్రా లను మంగళవారం విడుదల చేశారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో సీపీఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9వ తేదీన జిల్లా చేనేత మహాసభలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా చేనేత పై ఆధారపడి 6 వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తూ ఉండేవి ప్రభుత్వాలు మారిన చేనేతల తలరాతలు మారలేదని, పెట్టిన పెట్టుబడికి సరైన గిట్టుబాటు ధర రాక చేనేత కార్మికులు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూరిటీ లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలని 45 సంవత్సరాల దాటిన ప్రతి ఒక చేనేత కార్మికునికి పెన్షన్ ఇవ్వాలని, సబ్సిడీ రాయితీ ఇవ్వాలని 11 రకాల చేనేత రిజర్వేషన్ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని రెండు చేనేత అడ్వైజర్ బోర్డును పునరుద్ధరించాలని, పవర్ లూమ్స్ మగ్గాలను కట్టడికి ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసు ఏర్పాటు చేయాలని చేనేతపై జీఎస్టీని రద్దు చేయాలని ఆత్మహత్య చేసుకున్న ప్రతి ఒక కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో చేనేత మండల నాయకులు చంద్రశేఖర్, వి రవీంద్ర, ఎన్.రమేష్, నరసింహ, ఆంజనేయులు, జై రామ్, బి వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పేషెంట్లను బెంగళూరుకు పంపిన ఉమర్ ఖాన్

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మేజర్ పంచాయతీ స్థానిక మైనారిటీ షాదిమహాల్లో జనవరి 26వ తేదీన మైనార్టీ యువ నాయకుడు సమాజసేవకుడు ఉమర్‌ఖాన్ ఆధ్వర్యంలో సప్తగిరి హాస్పిటల్ బెంగళూరు వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, 13 మంది పేషంట్లకు మెరుగైన చికి త్సలు అందించాలని వైద్యులు సూచించారు, ఈ మేరకు మం గళవారం ఉదయం 7.గంటలకు ఉమర్‌ఖాన్ సొంత ఖర్చుల తో వాహనం ఏర్పాటు చేసి పేషెంట్లను బెంగళూరు సప్తగిరి హాస్పిటల్‌కు పంపారు. వారంతా ధన్యవాదాలు తెలిపారు.

టీడీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని ఒడిసి మండలం వెంకటాపురం పంచాయతీ నల్లగుట్లపల్లి గ్రామానికి చెందిన పలువురు టీడీపీలోకి చేరినట్లు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండదండలు అందిస్తామన్నారు. బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తోందన్నారు. వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వారు. మంజునాథ ఎల్.ఎల్.బి. మునీంద్ర. వెంకట రమణ. క్రిష్టప్ప. శ్రీనివాసులు. రామప్ప. వెంకటేష్. సురేంద్ర. రామన్న. ఆంజనేయులు. వెంకటరమణ, ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరంపై పర్యవేక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గుట్ట కింద పల్లి లో గల కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాంను ఎస్.కె యూనివర్సిటీ ఎన్ఎన్ ఎస్ సెల్ కోఆర్డినేటర్- డాక్టర్ డి.మురళీధర్ రావు, ఆదినారా యణ రెడ్డి పర్యవేక్షణ చేశారు. ఆరవ రోజును కళాశాలలోనే ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. బి.గోపాల్ నాయక్ ప్రిన్సిపాల్ డాక్టర్. కే.ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. క్లీన్ అండ్ గ్రీన్, ప్లాస్టిక్ క్లీనింగ్ మొక్కలను పర్యవేక్షించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేస్తున్న సేవ ఎనలేని దని, సమాజంలో క్రమశిక్షణతో నడుచుకోవాలని సూచించారు.

ఎల్లో మీడియా చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టండి

విశాలాంధ్ర-గోరంట్ల: ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలంలోని పుట్టగుండ్లపల్లి గ్రామ పంచాయితీలో గల బూచేపల్లి, బి .కొత్తపల్లి, పుట్టగుండ్లపల్లి, ఎస్సీ కాలనీ, గుంతపల్లి గ్రామాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పెను కొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి. ఉషాశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి, హిందూపురం పార్లమెంటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయ శాంత లు పర్యటించారు, అదేవిధంగా ఎల్లో మీడియా అసత్య ప్రచారాలను తిప్పి కొట్టి మన సంక్షేమ జగనన్న ప్రభుత్వానికి మరో సారి పట్టంకట్టాలని కోరారు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తెలుగుదేశం జనసేన ఇతర పార్టీలు జగనన్నపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు టీడీపీ కుట్ర రాజకీయాలకు వచ్చే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

మహాత్మా గాంధీ సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని తెదేపా కార్యా లయంలో మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి సవితమ్మ, నాయకులు పాల్గొన్నారు.

సూక్ష్మ బిందు సేద్యానికి ప్రభుత్వ ప్రోత్సాహం.

- అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.సుదర్శన్

విశాలాంధ్ర-పుట్టపర్తి : అన్నదాతను ఆధునిక వ్యవ సాయం దిశగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి (ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్) సుదర్శన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బుక్కపట్నం, కర్ణాటక నాగేపల్లి, జగరాజుపల్లి తదితర ప్రాంతాలలో పర్యటించి రైతులు పండిస్తున్న ఉద్యానవన పంటలను, డ్రిప్పు స్ప్రింకర్ల వినియోగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు బిందు సేద్యం ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. బుక్కపట్నం రైతు రవీందర్ రెడ్డికి చెందిన 2 ఎకరాల పొలంలో పండిస్తున్న మామిడి పంటను ప్రాజెక్ట్ డైరెక్టర్ పరిశీలించారు. అలాగే ఇటీవల పుట్టపర్తి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ మైదానంలో జరిగిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు చేతుల మీదుగా ఎంపికైన 30 మంది రైతులకు డ్రిప్పు, స్ప్రింకర్లు ఇతర సామాగ్రిని సుమారు రూ. 50 లక్షలకు పైగా సబ్సిడీ రూపంలో పంపిణీ చేసిన నేపథ్యంలో రైతుల పొలాల్లో ఏర్పాటుచేసిన వివిధ రకాల పరికరాలను, యంత్రాలు రైతు పివిసి లైన్ తదితర వాటిని నేటి పర్యటనలో పలు చోట్ల తనిఖీ చేశారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ జిల్లాలోని రైతులు 70%పైగా ఉద్యాన రంగంపై ఆధారపడి ప్రభుత్వ ప్రోత్సాహంతో 35 రకాల పంటలను పండిస్తున్నారని తెలిపారు. బిందు సేద్యానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్న కారు రైతులు కూడా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ప్రోత్సా హంతో 35 రకాల ఉద్యాన పంటలను పండిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులు ప్రభుత్వ అందిస్తున్న అన్ని రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు.

బీసీలంతా ఐక్యతతో టీడీపీని గెలిపిద్దాం

ప్రాణాలు అర్పించైనా అర్పిద్దాం

జయహో బిసి సదస్సులో గుండుమల తిప్పేస్వామి

విశాలాంధ్ర-అగళి : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచే సత్తా ఒక్క చంద్ర బాబుకే సాధ్యమని బీసీలంతా ఐక్యతతో అయన వెంట వుండి తెలుగుదేశం పార్టీని 175 నియోజకవర్గాల్లో గెలిపిఅంచుకోవడా నికి కృషి చేయాలని నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి పిలుపునిచ్చారు. ఉన్నత పాఠశాల ఆవరణం నుంచి పురవిధుల గుండా ర్యాలీ చేపట్టారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కన్యాకా పరమేశ్వరి కల్యాణ మండపంలో జరిగిన జయాహో బీసీ కార్యక్రమంలో గుండుమల తిప్పేస్వామి మాట్లడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించా లన్నారు. బీసీలను అణచివేసి తీవ్రంగా అన్యాయం చేసారన్నారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవా లన్నారు. వైఎస్ఆర్ పార్టీకి జంగమరనపల్లి ముద్దగిరియప్ప కరిదాసనపల్లి జవరప్ప, ఇరిగేపల్లి నాగరాజు తరుపున పలు కుటుంబాలు రాజీనామా అనంతరం శ్రీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు రంగయ్య, జడ్పీటీసీ ఉమేష్, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షుడు కొంకల్లు కృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు కుమార్ స్వామి, దాసిరెడ్డి, మడకశిర పట్టణ అధ్యక్షుడు మనో హర్, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, క్లస్టర్ ఇన్‌ఛార్జి శివకుమార్, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు తిప్పే స్వామి, సత్యసాయి జిల్లా అధ్య క్షులు ఎస్‌సిసెల్ అధ్యక్షుడు మంజునాథ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించండి..

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: మండలం పరిధిలోగల గ్రామాలలో ఓటరు జాబితాను క్షుణ్ణంగా బూత్ కమిటీ సభ్యులు పరిశీలించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని ముదిగుబ్బ, తాడిమర్రి, బత్తలపల్లి మండలాల బూత్ కమిటీ సభ్యులతో ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల వారీగా ఓటరు జాబితాను సేకరించిన వారు దొంగ ఓట్లు, డబుల్ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు ఉన్న ఎడల వాటిని గుర్తించి తొలగించే దిశగా ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకు వెళ్లాలని తెలిపారు. తదుపరి బత్తలపల్లి కమిటీ నియమించారు. అధ్యక్షు డిగా పురంశెట్టి రవి, ఉపాధ్యక్షుడు దాడి తోట కృష్ణయ్య, ఓబిరెడ్డి, ప్రధాన కార్యదర్శు లుగా ధారా గంగాధర, గంగయ్య, పెద్దన్న, ఇండ్ల రామాంజనేయులు, కార్యదర్శులు శ్రీనివాసులు, ఇండ్ల గోవర్ధన్, చెన్నారెడ్డి, డి.మధు, పి.మధు, దేవరకొండ నరసింహ, సంయుక్త కార్యదర్శిగా కుళ్లాయప్ప, గొంగటి హరి, రాధాకృష్ణ,నరేంద్ర, వంశీ, చెన్నయ్య, సాయి మోహన్, గోగుల రాజు, ఆర్వేటి రామానందలకు నియామక పత్రాలను వారు అందజేశారు. కార్యక్రమంలో ముదిగుబ్బ మండల కన్వీనర్ గుర్రం జయచంద్ర, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు జి. జీవి, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి జయ రామాంజనేయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని బత్తలపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఈనెల 27, 28 వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ధర్మవరం యశోద కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్ తెలిపారు. రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలలో సీనియర్ బాలికల విభాగంలో జరిగిన త్రోబాల్ పోటీలలో అనంతపురం జట్టు తరఫున ఆడి, ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు 9వ తరగతి హేమశ్రీ,9వ తరగతి వర్షిత, 8వ తరగతి మిథిలా, 8వ తరగతి దాత్రిలు రాష్ట్రస్థాయి త్రో బాలుకు ఎంపిక య్యారని తెలి పారు. సీనియర్ బాలుర విభాగంలో తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు 9వ తరగతి తన్మయశ్రీ,8వ తరగతి- కార్తీక్‌లు కూడా ఉన్నారని తెలిపారు.

నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం: రానున్న ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల కార్యాలయం వారు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేశారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ధర్మవరం మున్సిపల్ కమిషనర్ గా ఉన్న బండి శేషన్నను తెనాలి మున్సిపల్ కమిషనర్ గా బదిలీ వేశారు. వీరి స్థానంలో తూర్పుగోదావరి జిల్లా మండపేట మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న వీరిని ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది కమిషనర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ధర్మారం మున్సిపాలిటీ సమస్యలు, ప్రగతి వివరాలను తెలియజేశారు. తదుపరి రామ్ కుమార్ మాట్లాడుతూ ధర్మవరం మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో నడిపేందుకు చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, కార్యాలయ అధికా రులు, సిబ్బంది సహాయ సహకారాలు తీసుకొని, ముందుకు వెళతానని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఆనంద్‌కుమార్, మున్సిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మెళకువలతో కూడిన డ్రైవింగ్ నేర్వాలి

విశాలాంధ్ర-ధర్మవరం: మెలుకువలతో కూడిన డ్రైవింగు ప్రతి ఒక్కరూ నేర్వాలని కదిరి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం గణతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ చే ఉత్తమ సేవా పురస్కారం పొందిన సందర్భంగా పట్టణానికి చెందిన ప్రైవేటు డ్రైవింగ్ స్కూల్ యజమానులు బిస్మిల్లా డ్రైవింగ్ స్కూల్ కార్యాలయంలో వరప్రసాద్‌ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిస్మిల్లా డ్రైవింగ్ స్కూల్ యజమాని, డ్రైవింగ్ స్కూల్ సభ్యులు శివ, వీర, విజయ్ కుమార్, పవన్, ఫరీద్, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

4న ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 4వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్య క్షుడు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి బండి నాగేంద్ర తెలిపారు. స్వాతి క్లినిక్‌లో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నేడు యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో కంటి శిబిరాలు, నేత్ర స్వీకరణ లాంటి కార్యక్రమాలను ప్రజల నుండి విశేష స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కంటి వైద్య శిబిరం దాతలుగా గూండా నాగరాజు- సిద్ధి రాజేష్ సిల్క్స్- ధర్మవరం వ్యవహరిస్తున్నారని తెలిపారు. యువర్ ఫౌండే షన్ వారి సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి-కడప వారిచే నిర్వహి స్తున్నట్లు వారు తెలిపారు. కంటి శుక్లాలకు ఆపరేషన్లు చేయిస్తామన్నారు

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 31, జనవరి 2024

జై రైతు నినాదాలతో మార్మోగిన బిఎన్ హళ్లి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

విశాలాంధ్ర-రాయదుర్గం: మంగళవారం ప్రముఖ న్యాయవాది మరియు సామాజిక కార్యకర్త గౌని ప్రతాపరెడ్డి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మండలంలోని బిఎన్ హళ్లి గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో రైతుల సమస్యల గురించి బీఎన్ హళ్లి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనేక మంది రైతులు సాగునీటి కొరత గురించి చర్చించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రం నుండి మట్టి నమూనాలను సేకరించి తీసుకెళ్లి ల్యాబ్ ద్వారా వచ్చిన రిపోర్టులను అడిగితే గ్రామంలో ఏ పొలంలోనూ పెద్దగా నమూనాలు తీసుకోలేదని, కేవలం ఒకరిద్దరి రైతుల పొలాల్లో మాత్రమే నమూనాలు తీసుకున్నారని, అయితే వాటి ల్యాబ్ రిపోర్ట్ లు కూడా ఇంతవరకు రాలేదని రైతులు తెలిపారన్నారు. గ్రామ సమీపంలో ఉన్న రాయంపల్లి చెరువులో ఎల్లకాలం నీరు నిల్వ ఉండేటట్లు చూస్తే వ్యవసాయం చేసుకొని పంటలు పండించుకొని మేమే పదిమంది బాగోగులు చూస్తామని, కాకపోతే దశాబ్దాలుగా ఎవరు సాగునీటి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని, కనీసం ఇప్పుడైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రతి ఎకరాకు సాగునీరు ఎలా అందించాలని తలంపుతో బిగించి ముందుకెళితే భావితరాల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆకాంక్షించారు. రైతుల సమస్యల కోసం పోరాడటానికి మరియు సాగునీటి సాధన కోసం రాయదుర్గం రైతు రక్షణ వేదిక అనే ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గౌని ప్రతాప్ రెడ్డి ప్రకటించారు. అందుకు బిఎన్ హళ్లి రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బి తిప్పేస్వామి, కావలి శివన్న, జి.లక్ష్మీపతి, బి రాజు, టి.జనార్దన, ఏం.అనంత రాజు, ఈ.భీమప్ప, ఈ.సిద్దప్ప, ఈ జయరాం, బి.సురేష్, ఎస్.రాజశేఖర్, బి.తిప్పేస్వామి, కే.అర్జునప్ప, బీటీ శ్రీనివాసులు, బిటి.తిప్పేస్వామి, ఎస్.ప్రకాష్, ఎం.హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

మడకశిర కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర గుడిబండ : మడకశిర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు టీవీఎస్ మంజునాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశంలో భాగంగా సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు,అనంతరం టీవీఎస్ షోరూం మంజునాథ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ మంజునాథ్ ప్రజలకు ప్రతిక్షణం ఆపద్బాంధవుడుగా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి తన గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో గత 15 సంవత్సరాలుగా సేవలు చేస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ ఆయనకు దేవుడు ఆయువు ఆరోగ్యం ప్రసాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు నాగరాజు గౌడప్ప లోకేష్ కురుమూర్తి బాబు ప్రసాద్ పాల్గొన్నారు

తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం..

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ ప్రమీల మూర్తి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరిగింది, అయితే మలసముద్రం సర్పంచ్ సువర్ణ అశ్వర్థరెడ్డి బోర్లలో నీరు నిమ్మళ్లగా ఉన్న మోటార్లు తరచూ కాలిపోతున్నాయని, అలాగే అక్రమంగా ప్రైవేటు కొళాయిలు ఇష్టారాజ్యంగా తీసుకోవడంతో తాగునీటి సమస్య ఏర్పడుతుందని తాము గ్రామసభల్లో సమస్య రాకుండా ఎంతో కృషి చేస్తున్నామని ఆయన సమస్యలు వస్తున్నాయని అధికారులు కూడా సరిగ్గా స్పందించడం లేదని సభ దృష్టికి తెచ్చారు. అయితే అధికారులు వివిధ శాఖల అభివృద్ధి ప్రణాళిక పై చదివి వినిపించారు, ఈ సమావేశంలో ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, జడ్పీటీసీ అష్టన్ దాద్దా భాషా, వైస్ ఎంపీపీ రామ లక్ష్మమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, మండల కో ఆప్షన్ అబ్బాల్ జబ్బార్‌తో పాటు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రశాంతంగా ఉండే గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని రాయదుర్గం రూరల్ సిఐ ప్రసాద్ బాబు అన్నారు. మంగళవారం బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్ లో మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న రౌడీ షీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామాలలో శాంతియుతంగా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. బొమ్మనహాల్, నేమకల్లు తదితర గ్రామాల్లో ఉన్న రౌడీషీటర్లను స్టేషను పిలిపించి మాట్లాడారు. అనంతరం సరిహద్దులో చెక్‌పోస్ట్‌ల పరిశీలించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని కర్ణాటక మద్యం ఆంధ్రలోకి తీసుకొస్తే వారిని తనిఖీ చేసి వారిని అదుపులోకి తీసుకోవాలని సిబ్బందికి సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు ఉన్నారు.

మహాత్ముని సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం పురపాలక సంఘం టిడిపి కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి..

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని సోదన పల్లి గ్రామరైతు పొలంలో వరి నాట్లు సేంద్రియ ఎరువులతో రైతులు పంటలు అధిక దిగుబడి సాధించవచ్చని, విద్యార్థులకు వరి నాట్లపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని ఉపాధ్యాయులు ఎన్ఎం ముబీనా తెలిపారు. ఉపాధ్యాయులు ఎన్ఎం ముబీనా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులు పండిస్తున్న పంటలు రసాయన ఎరువుల వాడకం వల్ల అప్పులు ఊబిలో కూరుకుపోయి చేసిన అప్పులు తీర్చలేక పంట చేతికిరాక గిట్టుబాటు ధర లేక రైతులు అప్పులకోల్లో కూరుకుపోయి ఆత్మహత్యల పాల్పడుతున్నారన్నారు. వ్యవసాయంపై అధిక ఖర్చులు తగ్గించి సేంద్రియ ఎరువులతో ఆర్గానిక్ పద్ధతిలో ఆరుతడి పంటలు వేసుకొని అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక పివిస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్ వన్ ఆధ్వర్యంలో చెరువు రోడ్డు తోటగిరి చెరువుగిరి ప్రాంతాల్లో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆరవరోజుకు చేరుకుంది. స్థానిక భోగసముద్రం చెరువు సమీపంలోని కంపచెట్లని ముళ్లపొదలను తొలగించారు. ఎంతో మంది యాత్రికులు సందర్శించే ప్రాంతాన్ని శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను భోగసముద్రం జలమనుల పరిరక్షణ సమితి సభ్యులు పావనాయుడు అభినందించారు. వారసత్వ కట్టడాల సమీపాన శ్రమదానం చేస్తూ సందర్శకులకు సౌలభ్యాన్ని కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జెవివి ఎన్.శేషరావ్, తెలుగు అధ్యాపకులు రామన్న, కళాశాల పూర్వ విద్యార్థి భాస్కర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, శాలినీరాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. తదనంతరం వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించడానికి కాలనీల్లో ర్యాలీ నిర్వహించారు.

దళితుడి ఇంటి నిర్మాణం అడ్డగింత దారుణం..

విశాలాంధ్ర-పామిడి : పట్టణ పరిధిలోని ఎస్బిఐ బ్యాంక్ పక్కన దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడు.అయితే ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్ తీసుకోలేదని అనంతపురం అహూడా అధికారులు వచ్చి పర్మిషన్ లేనిదే కట్టకూడదని హెచ్చరించి వెళ్లారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మించు వ్యక్తి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ అనంతపురం అహూడా అధికారికి పామిడి మండల వ్యాప్తంగా వందల ఎకరాలలో అక్రమ వెంచర్లు నిర్మిస్తున్నారు. కానీ ఏ ఒక్క వెంచర్కు కూడా అహూడా పర్మిషన్ తీసుకోలేదు వారికి లేని చర్యలు దళితుడైన నాకు మాత్రం ఇంటి నిర్మాణానికి వచ్చి హెచ్చరించడం దారుణమన్నారు.అగ్రకులాలకు ఒక న్యాయం దళితులకు ఒక న్యాయమా అంటూ వాపోయారు.దళిత ఇంటి నిర్మాణానికి పర్మిషన్ వెంచర్ నిర్మాణాల పర్మిషన్ తీసుకోకుండా వెంచర్లు వేస్తున్నారని ఆయన తెలియజేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జగనన్న ఆరోగ్య సురక్ష 2ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈఓపిఆర్డి విజయమ్మ సూచించారు. మంగళవారం మండలంలోని లింగదహాల్ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో వైద్యాధికారులు కుమార్ రాజు, గీత భార్గవి, ఈఓఆర్డి విజయమ్మ మాట్లాడుతూ ప్రజలు, గర్భవతులు బాలింతలు, చిన్నారులు రక్తహీనతతో బాధ పడకూడదని, బీపీ, షుగరు వ్యాధిగ్రస్తులు గుండె జబ్బులు, పక్షవాతంకు గురి కాకుండా వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడాలని, క్షయ, కుష్టువ్యాధి లేని రాష్ట్రంగా వ్యాధి గ్రస్తులకు సేవలందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శివ ప్రసాద్, విజయ భారతి, సూపర్వైజర్ ఉమాదేవి, ఎంఎల్‌హెచ్‌పి బాలాజీ, గౌతమి, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, రత్నమ్మ పాల్గొన్నారు.

చికిత్స కోసం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ఆదివద్ది: అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గార్లదిన్నె ఎస్సీ హెల్త్ బీజేపీ నాయకులు మారెన్నకి మంగళవారం బీజేపీ పట్టణాధ్యక్షులు మైదుకూరు అంజనేయులు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జబీవల రెండురోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గార్లదిన్నె ఎస్సీ హెల్త్ బిజెపి నాయకులు మారెన్న తీవ్ర గాయాలు కావడంతో అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మారెన్నని పరామర్శించి తమ వంతు సాయంగా 5వేలు ఆర్థిక సహాయం అందజేశామన్నారు.

పోలీస్ అధికారులకు సర్పంచు సన్మానం

విశాలాంధ్ర-కణేకల్లు: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో రాయదుర్గం రూరల్ సిఐ ప్రసాద్ బాబును మరియు కణేకల్ ఎస్సై శ్రీనివాసులను మర్యాద పూర్వకంగా కలిసిన యెర్రగుంట సర్పంచ్ దంపతులు వన్నూరమ్మ హనుమంతు, వైసీపీ నాయకులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్. యస్వప్ప, ఎస్. నింగప్ప, వండ్రయ్య, తిరుపతయ్య, కణేకల్ ఎస్సై శ్రీనివాసోని, సిఐ ప్రసాద్ బాబును నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పూల మాల, దుప్పాలువతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

వీర గాథ 3.0లో రాష్ట్రస్థాయిలో దీక్షితకు ప్రథమ బహుమతి..

విశాలాంధ్ర - హిందూపురం : ఐడీబల ప్రభుత్వం నిర్వహించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం వీరగాథ 3.0లో భాగంగా వ్యాసరచన విభాగంలో హిందూపురం రూరల్ పరిధిలోని స్థానిక కిరికెర లోని ఎల్.ఆర్.జి. విద్యాలయం విద్యార్థిని జి.దీక్షిత రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. దీనిని పురస్కరించుకొని విజయవాడలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని దీక్షితకు కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఎస్ సురేష్ కుమార్, సమగ్ర శిక్షణ స్టేట్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రావు జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో పాటు రూ.5 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచిన దీక్షితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.ప్రసాద్, సెక్రటరీ బాలసుందరం, పివో సంజీవరెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

ఇరువురి మధ్య ఘర్షణ కేసు నమోదు

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని మలక వారి పల్లి గ్రామ శివారులోని ఆలయ చెరువు వద్ద మలక వారి పల్లి గ్రామానికి చెందిన బుక్కపట్నం మల్లికార్జున పై సోమవారం అదే గ్రామానికి చెందిన పూజారి వెంకటేష్, తండ్రి పూజారి శివప్ప ఇరువురు దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో బాధితున్ని అంబులెన్స్ ద్వారా కదిరి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి గాయపరచిన వారిపై ఏ ఎస్ ఐ ధనుంజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

అగ్రి అడ్వైజరి బోర్డు చైర్మన్‌కు నివాళులు

విశాలాంధ్ర-ఉరవకొండ: జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్ రెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. వజ్రకరూరు మండలం కమలపాడు గ్రామంలో మంగళవారం ఆయన భౌతికకాయన్ని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు అంబటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి ఆయన సతీమణి భువనేశ్వరి, వైఎస్ఆర్సీపీ జోనల్ యువనేత ప్రణయ్ రెడ్డి, రాష్ట్ర యువనేత కొనకొండ్ల భీమిరెడ్డి సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సందర్భంగా రాజశేఖర్ రెడ్డితో వారికి ఉన్న సన్నిహిత సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఈ అంత్యక్రియలకు పలువురు వైసీపీ నేతలు హాజరయ్యారు.

ప్రజా ప్రతినిధులను గౌరవించండి

విశాలాంధ్ర-లేపాక్షి: సోమవారం లేపాక్షి తహసీల్దార్ కార్యాలయంలో సిరివరం సర్పంచ్ నేత్రావతికి రెవెన్యూ అధికారులు తగిన గౌరవం ఇవ్వలేదని మంగళవారం ఉదయం తహసీల్దార్ కార్యాలయంలో వైఎస్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరెడ్డి సర్పంచ్ నాగేంద్ర వైఎస్సీపీ నాయకులు తహసీల్దారును మాట్లాడుతూ మహిళా సర్పంచుకు గౌరవం ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ సమస్యపై మాట్లాడు తున్నప్పుడు సర్పంచ్ నిలబడుకున్న మాట వాస్తవమేనని తదుపరి ఆమెను మేము గౌరవంగా కూర్చోబెట్టి మాట్లాడటం జరిగిందని తెలిపారు. గోపి దేవరపల్లి ఓబులాపురం గ్రామాలకు చెందిన రైతుల భూములను వెంటనే వారి భూముల వారికి అందజేసి రైతులకు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

బీసీ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - ఆగలి : స్థానిక బీసీ బాలురవసతి గృహాన్ని మంగళవారం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సి.రాజశేఖరయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించి విద్యార్థులను లెక్కించారు. అలాగే విద్యార్థుల వసతులను చిక్కి కోడిగుడ్డు భోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వసతి గృహ విషయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనాలు అందిస్తుంద న్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సమస్యలపై వార్డెన్ సికిందర్ భాషను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డెన్ సికిందర్ భాష, వసతి గృహ సిబ్బంది రఘు, విద్యార్థులు ఉన్నారు.

కుష్టుపై అవగాహన కలిగిఉండాలి

విశాలాంధ్ర-పరిగి: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ స్వరూప రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించి అనంతరం కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ స్వరూప రెడ్డి మాట్లాడుతూ శరీరం పైన స్పర్శ లేని, రాగి రంగులో కానీ ఎటువంటి మచ్చలైన ఉన్నచో వెంటనే సంబంధిత వైద్యాధికారిని సంప్రదించాలని తెలిపారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన లేపాక్షి దేవాలయ కమిటీ చైర్మన్..

విశాలాంధ్ర-లేపాక్షి: రాష్ట్ర సంస్కృతి పర్యాటక శాఖ మంత్రి రోజాను లేపాక్షి దేవాలయ చైర్మన్ కరణం రమా నందన్ తిరుపతిలో కలిశారు. అనంతరం దేవాలయ అభివృద్ధికి జటాయు మెక్ష్యగాట్ ఉత్సవాలు గుప్త కామేశ్వరుడు కామేశ్వరి దేవాలయ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి తమ శాఖ తరపున కచ్చితంగా తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. నూతనంగా చైర్మన్ బాధ్యతలు తీసుకున్న రమానందను శుభాకాంక్షలు తెలియజేశారు..

నూతన ఎస్సైని సన్మానించిన యూత్ సభ్యులు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్కు నూతన ఎస్సైగా వి.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే మంగళవారం బొమ్మనహాల్ మండలం వైకాపా యూత్ నాయకులు హరే సముద్రం రాముడు ఆధ్వర్యంలో యూత్ సభ్యులు ఎస్సై శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు .మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని ఎస్సై శ్రీనివాసులు వారితో అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగిన తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా యూత్ సభ్యులు నేమకల్లు అంజి, గోవిందవాడ సుధాకర్, బొల్లనగుడ్డం సుదర్శన్, దేవగిరి రమేష్, కురువళ్లి అనిల్ పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు శివానాయక్‌కు నివాళులు

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని గడ్డం తాండా గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ యువ నాయకుడు శివనాయక్ సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు %c% పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీచరణ్ భర్త చరణ్ రెడ్డి వారి స్వగ్రామం గడ్డం తాండాకు చేరుకుని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆదేవున్ని ప్రార్థిస్తూ ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, శివ నాయక్ పార్టీ కోసం ఎంతో కృషి చేశారు,ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు, శివ నాయక్ కుటుంబానికి ఎల్లప్పుడూ మేము అండగా ఉంటామని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైసీపీ నాయకులు శివ నాయక్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ వాసుదేవ నాయక్, ఉప సర్పంచ్ వసంత నాయక్, జెడ్పీటీసీ పాలే జయరామ్ నాయక్, ఎంపీపీ ప్రమీలమూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, కొత్తగంగిపల్లి సర్పంచ్ నర్సిరెడ్డి, ఎంపీటీసీ ఓబులరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘునాథరెడ్డి, వడ్డనాథరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట శివారెడ్డి, సుబ్బారెడ్డి తో పాటు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

గాంధీజీ కలలుగన్న సామ్రాజ్యాన్ని స్థాపిద్దాం...

విశాలాంధ్ర-బుక్కపట్నం: మహాత్మాగాంధీ కలలుగన్న సామ్రాజ్యాన్ని స్థాపించి ఆ మహనీయునికి ఘన నివాళులర్పిద్దామని పలువురు తెలిపారు. మంగళవారం మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకొని బాలుర ఉన్నత పాఠశాల నందు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రహిమాన్ మాట్లాడుతూ అహింసావాదంతో ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చు అని తెలిపిన గొప్ప మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని ఆయన అడుగుజాడల్లో నేటి తరం యువత పయనించి గాంధీజీ కలలుగన్న సామ్రాజ్యాన్ని స్థాపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రశాంత్ కుమార్, తల్లం మల్లికార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.